ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 202 శుక్రవారం 15 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

# ఏపీలో కాంగ్రెస్ 175 సీట్లలో పోటీ చేస్తుంది..!



**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ(మార్చి 14):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని ఆ రాష్ట్ర పీసీసీ చీఫ్ షర్మిల స్పష్టం చేశారు.ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఉందనడానికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు వచ్చిన 1,500 అప్లికేషన్లే సాక్ష్యమన్నారు. ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై బుధవారం పార్టీ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మధుసూదన్ మిస్త్రీ నేతృ త్వంలో ఢిల్లీలో కీలక భేటీ జరిగింది. ఇందులో ఆ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్కం ఠాకూర్, షర్మిల, సీనియర్ నేతలు రఘువీరా రెడ్డి, కొప్పుల రాజు పాల్గొన్నారు.అనంతరం షర్మిల మాట్లాడుతూ.. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం 1.17 శాతం ఓట్లు రాగా.. ఈసారి పెద్ద మొత్తంలో ఓటు శాతం పెంచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించేందుకు పార్టీ నాయకులు సైనికులుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. సీపీఐ, సీపీఎంలతో పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఐదేండ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఆయన అనుభవం కనీసం రాజధాని కట్టుకోవడానికి కూడా పనికిరాలేదని ఎద్దేవా చేశారు. గతంలో ప్రత్యేక హోదా గురించిన మాట్లాడిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.


# మీకు మంచి జరిగి ఉంటేనే మీ బిడ్డకు ఓటు వేయండి: సీఎం



**ఆంధ్ర ప్రగతి/బనగానపల్లె(మార్చి 14):** రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన 4,19,583 మంది పేద అక్కచెల్లెమ్మలకు రూ. 629.37 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడు నంద్యాల జిల్లా బనగానపల్లెలో బటన్ నొక్కి సీఎం జగన్ నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రసంగించారు."ఆర్థికంగా వెనుకబడిన ఓసీ అక్కచెల్లెమ్మలు, వారి కుటుంబాలకు కూడా మంచి చేస్తూ ఈరోజు మనందరి ప్రభుత్వం అమలు చేస్తున్న వైయస్సార్ ఈబీసీ నేస్తం అనే ఈ పథకంతో 45-60 సంవత్సరాల వయసులో ఉన్న నా అక్కచెల్లెమ్మలందరికీ రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమ, బ్రాహ్మణ.. తదితర ఓసీల్లో ఉన్న అక్కచెల్లెమ్మలకు కూడా ఆర్థిక స్వావలంబన కలిగిస్తూ ఏటా రూ.15,000 చొప్పున వరుసగా చేయి పట్టుకుని నడిపిస్తూ మూడేళ్లపాటు సహాయం అందించే కార్యక్రమంమే ఈ వైయస్సార్ ఈబీసీ నేస్తం" అని సీఎం జగన్ పేర్కొన్నారు.4,19,583 చెల్లెమ్మలకు వైయస్సార్ ఈబీసీ నేస్తం రూ. 629.37 కోట్ల నిధులు విడుదలచేవైయస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 4,19,528 మంది నా అక్కచెల్లెమ్మలకు 629 కోట్లు వారి ఖాతాల్లోకి నేరుగా జమ చేయనున్నామని, ఈ రోజు జమ చేస్తున్న ఈ సొమ్ముతో కలుపుకొంటే మూడు దఫాల్లో 4,95,269 మంది అక్కచెల్లెమ్మలకు మంచి జరిగిస్తూ రూ.1877 కోట్లు వైయస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా మంచి చేయగలిగామని,. ఈబీసీ నేస్తం పథకంలో కొత్తగా ఆర్థిక సాయం అందుకుంటున్న అక్కచెల్లెమ్మలు 65618 మంది అయితే, 107824 మంది నా అక్కచెల్లెమ్మలు ఇదే ఈబీసీ నేస్తం రెండు సార్లు పొందారని, 3,21,827 మంది అక్కచెల్లెమ్మలు మొత్తంగా మూడు సార్లు వైయస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా లబ్ధి అందుకున్నారని సీఎం తెలిపారు.అక్కచెల్లెమ్మలకు మంచి జరిగిస్తూ ఒక చేయూత ద్వారానే నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచెల్లెమ్మలకు దాదాపుగా 33,14,000 మందికి మంచి జరిగిస్తూ అడుగులు పడ్డాయని, వైయస్సార్ కాపు నేస్తం ద్వారా 4,64,000 మందికి మంచి జరిగిందని, వైయస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 4,95,000 మందికి మంచి

వివరాలు 2లో

# ఏపీలో ఎన్నికల విధుల నుండి వాలంటీర్ల తొలగింపు..!




**ఆంధ్ర ప్రగతి/అమరావతి (మార్చి14):** ఆంధ్రప్రదేశ్‌లో వాలంటీర్లను ఎన్నికల విధుల నుంచి తక్షణమే తొలగించాలని ఆదేశాలు వెలువడ్డాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి నుంచి ఉత్తర్వులు అందాయి.ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే ఈసీ మార్గదర్శకాల ఉల్లంఘనేనని ఆయన పేర్కొన్నారు.. పోలింగ్ ఏజెంట్లుగానూ వాలంటీర్లు ఉండరాదని, ఎన్నికలతో ముడిపడిన ఎలాంటి ప్రక్రియలోనూ వాలంటీర్లు పాల్గొనకూడదని కలెక్టర్లకు ఆదేశాలు అందాయి.2019లో ఏపీలో వైసీపీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారు. రాష్ట్రంలోని 2 .48 వేల మందిని వాలంటీర్లుగా నియమించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. పనిలో పనిగా అనధికారికంగా పార్టీ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తుండడంతో ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.ఓటరు జాబితాలో వాలంటీర్లు అక్రమాలకు పాల్పడ్డారంటూ ఎన్నికల సంఘానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదు అందడంతో వాటిని పరిశీలించిన అధికారులు వాలంటీర్లకు ఎన్నికల బాధ్యతలు అప్పగించవద్దని ఉత్తర్వులు వెలువడింది.

# 16న ఏపీ సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల..?




**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ (మార్చి 14):** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్ధమైంది. 48 గంటల్లో ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది.శనివారం లోపు నోటిఫికేషన్‌ను రిలీజ్ చేసేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమవుతోంది. ఎన్నికల కమిషన్ ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను సేకరించింది. మొత్తం ఏడు విడతల్లో లోక్‌సభ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఇక లోక్‌సభ ఎన్నికలతో పాటు.,.. ఏపీ, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు కూడా నోటిఫికేషన్ విడుదల కానుంది. అటు జమ్ముకశ్మీర్‌లోనూ ఎన్నికల నిర్వహణపై నిన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పర్యటించి వివరాలు తీసుకున్నారు. అక్కడ కూడా లోక్‌సభ ఎన్నికలతో పాటే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఇద్దరు కేంద్ర ఎన్నికల కమిషనర్లు నియామకం..!





**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ (మార్చి 14):** కేంద్ర ఎన్నికల సంఘంలో ఇద్దరు కమిషనర్‌ల నియామకం జరిగింది. బ్యూరోక్రాట్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేష్ కుమార్‌లను ఎన్నికల కమిషనర్లుగా నియమించారు.ఈ మేరకు సెలక్షన్ కమిటీ ఎన్నికల కమిషనర్ల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసింది. ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేయడానికి సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత ఆ కమిటీలో సభ్యుడైన లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు అధిర్ రంజన్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఎంపికకు సంబంధించిన వివరాలను వెల్లడించారు."ఈ కమిటీలో ప్రభుత్వానికి మెజారిటీ ఉంది. కేరళకు చెందిన జ్ఞానేష్ కుమార్, పంజాబ్‌కు చెందిన సుఖ్‌బీర్ సంధు ఎన్నికల కమిషనర్లుగా ఎంపికయ్యారు" అని అధిర్ రంజన్ చౌదరి పేర్కొన్నారు. ఇక, ప్రస్తుతం ఇద్దరు ఎన్నికల కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉన్న సంగతి తెలిసిందే.అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ.. "వారికి (ప్రభుత్వానికి) కమిటీలో (ఎన్నికల కమిషనర్‌ను నియమించే కమిటీలో) మెజారిటీ ఉంది. వారు ఇంతకుముందు నాకు 212 ఇచ్చారు.కానీ అపాయింట్‌మెంట్‌కు 10 నిమిషాల

వివరాలు 2లో

# సీఏఏ వల్ల ఎవరికి నష్టం ఉండదు.. ముస్లింలు కూడా అర్హులే

- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా



**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ(మార్చి 14):** సీఏఏపై బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. అవసరమైన డాక్యుమెంట్స్ లేని ముస్లిమేతరకు ఎలాంటి నిబంధనలు లేవన్నారు.85శాతం మంది వద్ద సరైన పత్రాలు ఉన్నాయని, వారిని వెంటనే గుర్తించాలన్నారు. ముస్లిమేతరులు మాత్రమే కాకుండా ముస్లింలు సైతం సీఏఏకు అప్లై చేసుకోవచ్చాన్నారు. సరైన పత్రాలు లేని వారికి కూడా త్వరలోనే ప్రభుత్వం ప్రత్యాన్మయం ఏర్పాటు చేస్తోందన్నారు. సీఏఏ ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టం కాదన్నారు.పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌లలో హింసించబడ్డ మైనారిటీలకు

వివరాలు 2లో

# టిడిపిలో చేరిన వైసిపి కర్నూలు ఎంపీ



**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి14):** వైసీపీకి చెందిన కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ గురువారం ఉండవల్లిలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో టీడీపీ లో చేరారు.ఈ సందర్భంగా సంజీవ్ కుమార్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కర్నూల్ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తాను టీడీపీలో చేరానని వెల్లడించారు. వైసీపీలో సామాజిక న్యాయం లేదని ఆయన విమర్శించారు.బీసీలకు తగిన ప్రాధాన్యత లేదని దుయ్యబట్టారు. తాను ఎలాంటి సీటు ఆశించకుండా భేషరతుగానే టీడీపీలో చేరానని స్పష్టం చేశారు. కర్నూలుకు తాగునీరు ఇవ్వలేనప్పుడు వైసీపీ లో ఎందుకని రాజీనామా చేసినట్లు వివరించారు. రాబోయే ఐదేండ్ల చంద్రబాబు పాలనలో కర్నూలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. వైసీపీలో సీఎం అపాయింట్‌మెంట్ దొరకడం కూడా కష్టమేనని ఆరోపించారు.

# మీకు మంచి జరిగి ఉంటేనే మీ బిడ్డకు ఓటు వేయండి: సీఎం

(మొదటి పేజీ తరువాయి)

జరిగించామని, మొత్తంగా 45-60 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న అక్కచెల్లెమ్మలు 44,74,000 మందికి మంచి జరిగిస్తూ ఈ 58 నెలల కాలంలో అడుగులు పడ్డాయని సీఎం వివరించారు.అక్కచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్ గానీ, అమ్మ ఒడి, వైయస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఇళ్ల పట్టాలపంపిణీ, అక్కచెల్లెమ్మల పేరిటే రిజిస్ట్రేషన్, ఇళ్లు కట్టించే కార్యక్రమం, విద్యా దీవెన, వసతి దీవెన.. ఇవన్నీ కూడా నా అక్కచెల్లెమ్మలు బాగుండాలని, కుటుంబాలు బాగుండాలని ఎక్కడా కూడా కులం చూడటం లేదు, వర్గం, మతం, ప్రాంతం, చివరకు ఏ పార్టీకి ఓటు వేశారనేది కూడా చూడటం లేదని సీఎం స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల్లో సింహ భాగం నా అక్కచెల్లెమ్మల పేరుమీదే, వారి చేతికే అందిస్తున్న ప్రభుత్వం కూడా ఇంతకుముందు ఎప్పుడూ జరగని విధంగా జరిగిస్తున్నది కేవలం ఈ 58 నెలల కాలంలోనే జరిగిందని సీఎం అన్నారు.ఇలా ఈ 58 నెలల కాలంలోనే ఎప్పుడూ జరగని, చూడని విధంగా ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లో వేశామని, ఎప్పుడూ జరగని విధంగా అడుగులు పడిన పరిస్థితులు ఇప్పుడే కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఇందులో రూ.1.89 లక్షల కోట్లు నా అక్కచెల్లెమ్మలకే నేరుగా వారి ఖాతాల్లోకి వెళ్లియని చెప్పారు. మహిళా సాధికారత పరంగా ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేసి, అందులో ఏదైతే హామీలిచ్చామో ఆ హామీలన్నీ ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావిస్తూ ఏకంగా 99 శాతం హామీలను అమలు చేసి ఈరోజు ఆ మేనిఫెస్టో తీసుకొని నేరుగా మీ ఇంటికి వచ్చి మన ప్రజా ప్రతినిధులు మీరే చూడండని, చెప్పిన ప్రతి ఒక్కటీ జగనన్న చేసి చూపించాడని, మీరే టిక్కు పెట్టండని ధైర్యంగా మీ ఇంటి గడప తొక్క గలిగిన పరిస్థితి ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంది. మేనిఫెస్టో అంటే ఎన్నికలప్పుడు ప్రజల్ని మోసం చేయడం, రంగురంగుల హామీలివ్వడం, వచ్చిన తర్వాత చెత్తబుట్టలో వేయడం అనే సంప్రదాయాన్ని మారుస్తూ ఒక బైబిల్, భగవద్గీత, ఖురాన్ గా భావించిన పరిస్థితి కేవలం మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతే జరిగిందని సీఎం ఉద్ఘాటించారు. చంద్రబాబు పేరు చెబితే 14 సంవత్సరాలు, 3 సార్లు సీఎం అయిన వ్యక్తి పేరు చెబితే అక్కచెల్లెమ్మలకు గుర్తొచ్చేది బాబు చేసిన వంచనలు గుర్తుకొస్తాయి. పొదుపు సంఘాల మహిళలకు చంద్రబాబు చేసిన దగా గుర్తుకొస్తుంది. ఆయన చేసిన ఒక్కటంటే ఒక్క మంచీ గుర్తుకురాదు. ఒక్క స్కీము కూడా గుర్తుకురాని పరిస్థితి. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించే ఓ మోసగాడు గుర్తుకొస్తాడు. 5 సంవత్సరాలకోసారి కార్లు మార్చినట్లుగా భార్యలను మార్చే ఒక మ్యారేజీ స్టార్, ఓ వంచకుడు గుర్తుకొస్తాడు. ఒకరికి విశ్వసనీయత లేదు. మరొకరికి విలువలు లేవు. వీరు మూడు పార్టీలుగా కూటమిగా ఏర్పడి ఈరోజు మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారు.. కాదు కాదు.. మూడు పార్టీలుగా కూటమిగా ఏర్పడి పేదవాడి భవిష్యత్ మీద యుద్ధానికి వస్తున్నారు. ఇదే ముగ్గురు ఇదే చంద్రబాబు, ఇదే పవన్ కల్యాణ్, ఇదే దత్తపుత్రుడు, ఇదే బీజేపీతోనే కలిసి 2014లో కూడా ఇప్పుడు చెబుతున్న మోసపూరిత వాగ్దానాలు ఇదే మాదిరిగేనే స్టేజీ మీద కూర్చొని ఎన్నికల మేనిఫెస్టో అంటూ ఈ మాదిరిగా ఇచ్చారు. చంద్రబాబు సంతకం పెట్టి మరీ ప్రతి ఇంటికీ పంపించాడు. ఇందులో ఈయన రాసిన మాటలు, వాగ్దానాలు.. రైతులకు రుణ మాఫీపై మొదటి సంతకం చేస్తానన్నాడు. 87612 కోట్ల రుణాలు మాఫీ చేస్తానని ఎగనామం పెట్టాడు. పొదుపు సంఘాల రుణాలు 14205 కోట్లు మాఫీ చేస్తానని, నా అక్కచెల్లెమ్మలను అడ్డగోలుగా మోసం చేశాడు. మహిళా రక్షణకు ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ కథ దేవుడెరుగు.. విజయవాడలో ఏకంగా కాల్ మనీ సెక్స్ రాకెట్ నడిపించారు. ఆడబిడ్డ పుట్టిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు ఖాతాల్లోకి వేస్తానన్నారు. ఒక్కరికంటే ఒక్కరికైనా ఆడపిల్ల పుట్టినప్పుడు మీకుగానీ, మీకు తెలిసిన వారికిగానీ ఒక్కరికైనా రూ.25 వేలు బ్యాంకు అకౌంట్లోకి డిపాజిట్ చేశాడా అని అడుగుతున్నా. ఇంటికో ఉద్యోగం, ఉద్యోగం ఇవ్వకపోతే ప్రతి ఇంటికీ రూ.2 వేల నిరుద్యోగభృతి. 5 సంవత్సరాలకు రూ.1.25 లక్షలు. ఒక్కరికంటే ఒక్కరికైనా ఇచ్చాడా? ఈ మాదిరిగా పాంప్లేట్లు చూపించాడు. రాష్ట్రాన్ని సింగపూర్ చేస్తానన్నాడు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఏకంగా హైటెక్ సిటీలు కడతానన్నాడు. మేనిఫెస్టో అని తెచ్చాడు. అక్కచెల్లెమ్మలకు ఇందులో కొన్ని పేజీలు పెట్టాడు. 2014లో ఇచ్చిన మేనిఫెస్టోలో పేజీ నంబర్ 16, 17లో.. అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన 9 హామీలు గుర్తుచేస్తా. మద్యం బెల్ట్ షాపులను రద్దు చేస్తూ రెండో సంతకం చేస్తామన్నారు. పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తామన్నారు. పుట్టిన ప్రతి ఆడబిడ్డకు మహాలక్ష్మి పేరుతో రూ.25 వేలు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తామన్నారు. పండంటి బిడ్డ పథకం ద్వారా పేద గర్భిణులకు రూ.10 వేలు అందిస్తామన్నారు.పేద మహిళలకు స్మార్ట్ ఫోన్లు ఉచితంగా ఇస్తామన్నారు. సంవత్సరానికి ఒక్కో కుటుంబానికి 12 వంట గ్యాస్ సిలిండర్లు, ఒక్కో సిలిండర్ పై రూ.100 సబ్సిడీ. 5 ఏళ్లలో రూ.6,00 ఇస్తామన్నారు. హైస్కూలు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తామన్నారు.మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కుటీర లక్ష్మి తీసుకొచ్చి ఆర్థిక స్వావలంబన ఇస్తామన్నారు. మహిళా ప్రొటెక్షన్ ఫోర్స్.. ఇవన్నీ కేవలం మహిళలకు సంబంధించిన 9 హామీలు. ఇందులో ఏ ఒక్కటైనా చంద్రబాబు అనే వ్యక్తి ఆయన సీఎం అయిన తర్వాత 2014-19లో ఆయన, ఆయనతోపాటు దత్తపుత్రుడు, ఈ బీజేపీ ముగ్గురూ కలిసి ఫొటోలు దిగి, మేనిఫెస్టో రిలీజ్ చేసి, సంతకాలు పెట్టి ఇంటింటికీ పంపిచాడు. ఒక్కటంటే ఒక్కటైనా చేశాడా? అని అడుగుతున్నా. ఇంతటి దారుణంగా మోసం చేస్తున్న ఈ వ్యక్తులకు మనం మళ్లీ వచ్చే ఎన్నికల్లో మళ్లీ మనల్ని మోసం చేస్తూ, రంగు రంగుల మేనిఫెస్టో అని పేర్లు చెబుతూ, మళ్లీ మోసం చేసేందుకు ప్రతి ఇంటికీ కేజీ బంగారం ఇస్తామని చెబుతూ, ప్రతి ఇంటికీ బెంజ్ కారు కొనిస్తామని చెబితే ఇలాంటి మోసాలను నమ్మడం ధర్మమేనా, న్యాయమేనా? ఆలోచన చేయమని అడుగుతున్నా.మీ బిడ్డ ఒకవైపున మేనిఫెస్టో అనేది చెబితే 2019లో రిలీజ్ చేస్తే ఒక బైబిల్ గా, భగవద్గీత, ఖురాన్ గా భావిస్తూ ఏకంగా 99 శాతం హామీలు అమలు చేసి మీ దగ్గరికి వచ్చి ఆశీస్సులు అడుగుతున్నాడు. మరోవైపున పచ్చి మోసగాళ్లు, పచ్చి దగాకోర్లు, పచ్చి మాయామాంత్రికులు మరోవైపున ఉండి యుద్ధం జరుగుతోంది.ఈ యుద్ధంలో మీ బిడ్డకు మోసం చేయడం చేతకాదు. అబద్ధాలు చెప్పడం చేతకాదు. రాబోయే రోజుల్లో ఇలాంటి అబద్ధాలు, మోసాలు ఇంకా ఎక్కువ వింటాం. మీ బిడ్డ ఇచ్చే మేనిఫెస్టోకన్నా ఇంకా రంగురంగుల మేనిఫెస్టో ఇస్తారు. మీ ఇంట్లో మీకు మంచి జరిగిందా లేదా అన్నది మాత్రమే కొలమానంగా తీసుకోండి. మీ బిడ్డ ప్రభుత్వంలో మీ ఇంటికి మంచి జరిగి ఉంటే మాత్రం మీరే మీ బిడ్డకు సైనికుల్లా, స్టార్ క్యాంపెయినర్లుగా ముందుకు రండి అని పిలుపునిస్తున్నా, మోసం చేసిన వాళ్లకు, అబద్ధాలు చెప్పే వాళ్లకు గట్టి గుణపాఠం చెప్పే కార్యక్రమం ఒక్క నా అక్కచెల్లెమ్మల కుటుంబాలు మాత్రమే చేయగలుగుతాయి. ఓటు అనే ఒకే ఒక్క దివ్యాస్త్రంతో మాత్రమే చేయగలుగుతామని గట్టిగా చెప్పండి.

---

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నలుగురికి ఆర్థిక సహాయం

**- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయాన్ని అందచేసిన జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 14):** నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణానికి వైయస్సార్ ఈబిసీ నేస్తం మూడో విడత నిధులు విడుదల చేయడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన మంచి మనసును మరోసారి చాటుకున్నారు.గూడూరు మండలం చనుగొండ్ల గ్రామ నివాసితుడు హరిజన గోరంట్ల తాను వికలాంగుడనని, పేదరికంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని... బికాం డిగ్రీ పూర్తి చేశానని పై చదువులకు, కోచింగ్ కు ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా... ముఖ్యమంత్రి వెంటనే స్పందించి పైచదువులకు 15,000 రూపాయలు, జీవనోపాధికి మరో 15000 సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించాలని కలెక్టర్ ని ఆదేశించారు. సియం ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 30 వేల రూపాయల చెక్కును కలెక్టర్, జాయింట్ కలెక్టర్ హరిజన గోరంట్లకు అందజేశారు.బనగానపల్లె మండలం తిమ్మాపురం గ్రామ నివాసితుడు షేక్ అబ్దుల్ వజీద్ తన కుమారుడు కిడ్నీ సమస్యతో ఒకటిన్నర సంవత్సరం నుండి బాధపడుతున్నాడని... నెలకు 5000 రూపాయలు వైద్యానికి ఖర్చవుతుందని తాను పేద వాడినని ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రిని కోరగా.... వెంటనే స్పందించి వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ ని ఆదేశించారు. సియం ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా షేక్ అబ్దుల్ వజీద్కు లక్ష రూపాయల చెక్కును కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు.అలాగే అవుకు మండలం వేములపాడు గ్రామ నివాసితుడు బి.మనురాహుల్ తాను 6 సంవత్సరాల నుండి వికలాంగత్వంతో బాధపడుతున్నానని వ్యాధి చికిత్సకు తగిన ఆర్థిక స్తోమత తమ వద్ద లేదని, ముఖ్యమంత్రి గారు సహాయం చేయాలని కోరగా... ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ ని ఆదేశించారు. సియం ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా షేక్ లక్ష రూపాయల చెక్కును కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు.బనగానపల్లె పట్టణ వాస్తవ్యులు అబ్దుల్ హాజీమ్ తనకు 20 సంవత్సరాల వయసు ఉందని ఇంటర్ ఫెయిల్ అయ్యానని... నాకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరగా... ముఖ్యమంత్రి వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ ని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డా. డా. కె.శ్రీనివాసులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వ్యాపారం చేసుకునేందుకు 2 లక్షల రూపాయల చెక్కును అబ్దుల్ హాజీమ్ కు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అంగవైకల్యం, కిడ్నీ సమస్యలతో బాధపడుతూ ఇప్పటివరకు వారు సొంత నిధులతో ఖర్చుపెట్టిన ఖర్చుపెట్టిన మొత్తాన్ని రీయింబర్స్ చేస్తూ భవిష్యత్తులో జరిగే వైద్య ఖర్చులకు కూడ ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సభా వేదిక, హెలిపాడు ప్రాంతంలో ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రాలు ఇచ్చిన 22 మంది అర్జీదారులకు ఆర్థిక సహాయం, పెన్షన్లతో పాటు వ్యాధిగ్రస్తులు ఇప్పటివరకు వారి సొంత నిధులతో వైద్యానికి ఖర్చు పెట్టుకున్న మొత్తానికి పూర్తిస్థాయి రియంబర్స్మెంట్ కు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.అడిగిన వెంటనే ఆర్థిక సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రికి మరియు జిల్లా కలెక్టర్కు సంబంధిత అర్జీదారులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

---

# వైఎస్సార్ ఈబీసీ నేస్తంలో మాట్లాడిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి






**ఆంధ్ర ప్రగతి/బనగానపల్లె(మార్చి 14):** నమస్కారం, ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బనగానపల్లె ప్రజలకు ఈ రోజు పండుగ రోజు, అన్నా నాడు వీరబ్రహ్మేంద్రస్వామి బనగానపల్లెలో కాలజ్ఞానం రాసినప్పుడు ఏ విధంగా ఆయన చెప్పింది నిజమైందో అదే విధంగా సీఎం ఇచ్చిన హామీలు అన్నీ నిజమయ్యాయి. ఈ ఏడాది వర్షాలు తగ్గినా రైతులకు ఇబ్బంది లేకుండా గోరకల్లు రిజర్వాయర్ నింపి రైతులను ఆదుకున్న చరిత్ర సీఎంగారిది, అదే విధంగా ఇక్కడ వంద పడకల ఆసుపత్రిని, బనగానపల్లెలో 4 లైన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ ఇలా అన్నీ ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం, సీఎం సహకారంతో ప్రతీ పల్లెకు రోడ్డు, ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటుచేశాం. ఇక్కడ టీడీపీ నాయకుడు బీసీ జనార్ధన్ రెడ్డి ఇళ్ళ పట్టాలు అడ్డుకుని రాకుండా చేశారు. మనం మళ్ళీ అధికారంలోకి రాగానే వారందరికీ పట్టాలు ఇచ్చి ఇళ్ళు కట్టించాలి. ఇక్కడ నాపరాతి గనుల్లో పనిచేస్తున్న పేదల బతుకులు మారేలా మళ్ళీ మన ప్రభుత్వం రాగానే గనులకు రాయల్టీ తగ్గిస్తే వారికి ఉపాధి దొరుకుతుంది. స్థానికంగా ఉన్న నీటి సమస్యను తీర్చేలా నిధలు, పథకాలు మంజూరు చేయాలని కోరుతున్నాను. ఇక్కడ వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేయడం వల్ల ఈ ప్రాంత వాసులకు మరింత ఉపయోగకరంగా ఉంటుంది, చాలా సంతోషంగా ఉంది. ఇప్పటివరకు ఏ ప్రమాదం జరిగినా కర్నూలు వెళ్ళాల్సివచ్చేది, కానీ ఇప్పుడు ఇక్కడే ఏర్పాటుచేశారు. లబ్ధిదారురాలు పద్మావతమ్మ మాట్లాడుతూ థ్యాంక్యూ అందరికీ నమస్కారం, అన్నా మేం ఆర్యవైశ్యులం, మా ఓసీలలో మమ్మల్ని గుర్తించి పథకం అందించడం చాలా సంతోషంగా ఉంది, నా భర్త చనిపోయారు. ఈ సమయంలో ఈ పథకం ఇవ్వడం నాకు చాలా ఉపయోగపడింది.నాకు 45 ఏళ్ళు రాగానే వలంటీర్ వచ్చి ఈ పథకం గురించి చెప్పాడు. సచివాలయంలో ఈబీసీ నేస్తం పథకం అర్హురాలైనట్లు చెప్పగానే సంతోషమేసింది, నేను రెండేళ్ళుగా రూ. 30 వేలు తీసుకున్నాను. ఈ డబ్బు నా అనారోగ్య సమయంలో చాలా ఉపయోగపడింది.మీరు మా ఓసీలకు ఇస్తామని చెప్పకుండా సాయం చేస్తున్నారు. నాకు వితంతు ఫించన్ కూడా వస్తుంది. ఒకటో తేదీ వచ్చిందంటే చాలు వలంటీర్ వచ్చి ఇస్తున్నాడు, ప్రజల వద్దకే పాలన అంటే ఇదే, నాకు జగనన్న చేదోడు సాయం కూడా వచ్చింది. నాకు వచ్చిన డబ్బుతో కుట్టుమిషన్‌లు కొన్నాను.ఇంకా ఇద్దరికి ఉపాధి కల్పించాను. మీరు నేనున్నానంటూ చేస్తున్నారు. మా ఆర్యవైశ్యులను మీరు గుర్తించి సాయం చేశారు. ధన్యవాదాలు.

---

## ఇద్దరు కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం..!

(మొదటి పేజీ తరువాయి)

ముందు వారు మళ్లీ నాకు కేవలం ఆరు పేర్లను ఇచ్చారు. ఈ కమిటీ నియామకాల్లో సీజేఐ జోక్యం ప్రభుత్వం అటువంటి చట్టం చేసిందని నాకు తెలుసు. సీజేఐ అక్కడ లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం అనుకూలమైన పేరును ఎంచుకోవచ్చు. ఇది ఏకపక్షమని నేను చెప్పడం లేదు.. కానీ అనుసరిస్తున్న విధానంలో కొన్ని లోపాలు ఉన్నాయి" అని అన్నారు. అయితే భారత్‌లో మరికొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉంది. అయితే ఈలోపు ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేశారు. అరుణ్ కుమార్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఆమోదించారు.అయితే సాధారణంగా కేంద్ర ఎన్నికల సంఘంకు సంబంధించి ముగ్గురు సభ్యుల కమిషన్ ప్యానెల్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లు ఉంటారు. ఫిబ్రవరిలో ఎన్నికల కమీషనర్ అనుప్ చంద్ర పాండే పదవీ విరమణ తర్వాత.. ముగ్గురు సభ్యుల కమిషన్ ఇద్దరికి పడిపోయింది. అయితే తాజాగా అరుణ్ గోయల్ రాజీనామా.. అందుకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో.. ప్రస్తుతం ఆ ప్యానెల్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే మిగిలి ఉన్నారు. ఈ నేపథ్యంలోనే లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే.. సెలక్షన్ కమిటీ ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసింది.

## సీఏఏ వల్ల ఎవరికి నష్టం ఉండదు.. ముస్లింలు కూడా అర్హులే

(మొదటి పేజీ తరువాయి)

11 సంవత్సరాల నిబంధన తగ్గించి 5సంవత్సరాలకు కుదించాలని కేంద్రం సీఏఏకు తెలిపింది. డిసెంబర్2014 కంటే ముందు భారత్‌లోకి ప్రవేశించిన వారందరూ గుర్తింపు ఉన్న దేశాల నుంచి వచ్చిన డాక్యుమెంట్స్ చూపిస్తే సరిపోతుందన్నారు. రాజ్యాంగం ప్రకారం అందరు ఈ చట్టాన్ని ఉపయోగించుకోవచ్చన్నారు. అన్యాయంగా తమ పౌరసత్వాన్ని రద్దు చేస్తారన్న అపోహలతో కొందరు నిరసనలు చేస్తున్నారని, ఎవరికి అన్యాయం జరగదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.2019లోనే ఈ చట్టం ఉభయ సభల్లో ఆమోదం పొందిందన్నారు. కోవిడ్ మూలంగా అమలు చేయడంలో జాప్యం కలిగిందన్నారు. ప్రతి పక్షాలు ఆరోపించే విధంగా ఎన్నికల కోసం ఈ చట్టాన్ని ముందుకు తీసుకు వస్తుందన్న దానిలో ఏమాత్రం నిజం లేదని అమిత్‌షా కొట్టి పారేశారు.

## గీతాంజలి ఆత్మహత్య కేసులో కీలక పరిణామం.. ఇద్దరి అరెస్టు



**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి 14):** వైసీపీ పథకాలను పొగిడినందుకు సోషల్ మీడియాలో ట్రోలింగ్ బారిన పడి ఆత్మహత్య చేసుకున్న గీతాంజలి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గీతాంజలిపై అసభ్యంగా పోస్టులు పెట్టిన ఇద్దరిని తెనాలి పోలీసులు అరెస్టు చేశారు. టీడీపీ సోషల్‌మీడియా కార్యకర్త రాంబాబుతో పాటు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన దుర్గారావును అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరిని తెనాలి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

### అసలేం జరిగిందంటే..

జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కారణంగా తన కుటుంబానికి ఎంతో మేలు జరిగిందని తెనాలికి చెందిన గీతాంజలి వీడియో ఒకటి సోషల్ మీడియాలో కొద్దిరోజుల క్రితం వైరల్‌గా మారింది. అయితే ఈ వీడియో చూసిన ప్రతిపక్ష టీడీపీ, జనసేన కార్యకర్తలు గీతాంజలిని ట్రోలింగ్ చేశారు. కొంతమంది అయితే హద్దులు దాటి అసభ్యకరంగా ఆమెను దూషించారు. బూతులు తిట్టారు. సోషల్‌మీడియా వేధింపులతో మానసిక క్షోభకు గురైన గీతాంజలి.. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. దీంతో ఈ ఘటనపై స్పందించిన ఏపీ సీఎం జగన్.. మృతురాలి కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే ఆడబిడ్డల గౌరవ ప్రతిష్ఠలకు, మర్యాదలకు భంగం కలిగించే ఏ ఒక్కరినీ చట్టం వదిలిపెట్టదని హెచ్చరించారు. ఈ క్రమంలోనే దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## పాండురంగాపురంలో టిడిపి నాయకులతో సమావేశం



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్(మార్చి 14):** నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామంలో మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ టిడిపి నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఫరూక్ పాండురంగాపురం గ్రామ టిడిపి నాయకుల తో చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలు , శంఖారావం కిట్ల పంపిణీ ఎలా జరుగుతుంది అని అడిగి తెలుసుకున్నారు. అలాగే టిడిపి గెలుపులో పాండురంగాపురం గ్రామం లో మెజారిటీ తీసుకురావాలని సూపర్ సిక్స్ పథకాలని ఇంటింటికి చేరే విధంగా చూసుకోవాలని అలాగే బీసీ డిక్లరేషన్ ని కూడా ప్రజలకు వివరించాలని తెలియజేశారు ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా ఓటు పై వారికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాండురంగాపురం గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విధ్వంసం బుక్‌ను క్లస్టర్లకు అందజేసిన నంద్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 14):** ఆంధ్రప్రదేశ్ (2019-24) రాజకీయాల పై జర్నలిస్ట్ ఆలపాటి సురేష్ కుమార్ గారు రచించిన విధ్వంసం బుక్ ను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారని రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా విధ్వంసం బుక్ ను మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ గారు క్లస్టర్లకు ఇవ్వాలని రాష్ట్ర పార్టీ ఆదేశించడంతో ఈ విధ్వంసం బుక్ ను క్లస్టర్ 1 క్లస్టర్ 3 కి అందించడం జరిగింది .. ఆంధ్రప్రదేశ్ లో ఈ వైఎస్ఆర్సిపి పాలనలో ఏ విధంగా ప్రజలపై దాడులు జరిగాయి ఏ విధంగా ప్రజలు నష్టపోయారో, ప్రజలపై పన్నుల భారాలు ఎలా పడ్డాయో వాటిని అన్నిటిని వివరిస్తూ ఈ బుక్ లో పొందుపరచడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఈ బుక్ ను చదివి మనం ఈ 5 సంవత్సరాల్లో ఏం నష్టపోయామో తెలుసుకోవాలని ఫరూక్ తెలియజేశారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శిల్పా రవి




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 14):** పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి. నంద్యాల పట్టణంలోని మసీద్ ఎ ఆసద్బున్ అబీవఖాస్ మరియు ఫాతిమా మసీద్ నందు ముస్లిం సోదరులతో, పెద్దలతో కలిసి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అల్లా అందరికి మంచి చేయాలని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మసీద్ పెద్దలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు. అల్లా దయవల్ల నంద్యాల నియోజకవర్గంలో ఎన్నడు జరగని విధంగా అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు నిర్వహించడం జరిగిందని, అదే విధంగా 2024 సంవత్సరంలో కూడా మరింత అభివృద్ధి చేపట్టడానికి ఆ అల్లా కృపచూపాలని ఎమ్మెల్యే కోరారు.



# ఆదివాసి బతుకుల్లో వెలుగులు

**- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**
**- అనకాపల్లి జిల్లాలో కొనసాగుతున్న ఎస్టీ కమిషన్ సభ్యుడి పర్యటన.. - ఎస్టి కమిషన్ సభ్యుడితోపాటు పర్యటిస్తున్న జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్**




**ఆంధ్ర ప్రగతి/అనకాపల్లి(మార్చి 14):** అనకాపల్లి జిల్లా చోడవరం అధికారులు తమ పరిధిలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కచ్చితంగా సద్వినియోగం చేయాలని అవసరమైతే అంతకుమించి నిధులు వెచ్చించిన మంచిదేనని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు ఒడిత్య శంకర్ నాయక్ సూచించారు. గిరిజనులకు అండగా నిలవడంలో గత ప్రభుత్వాలకు నేటి జగనన్న ప్రభుత్వానికి ఎంతో తేడా ఉందని వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలపడమే సర్కారు ధ్యేయమన్నారు. బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా చోడవరం వచ్చిన ఆయన స్థానిక అంబేద్కర్ భవనంలో ట్రైబల్ రైట్స్ ఫోరం ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ నాయకులు మాడుగుల, బుచ్చయ్యపేట చౌడవరం మండల అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థి సంఘ నాయకునిగా ఉన్నప్పటి నుంచి తన కు ఆయా వర్గాల ఎదుర్కొంటున్న సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు తాసిల్దారు ఎస్టీ సబ్ ప్లాన్ ఏరియాలో గిరిజనుల స్మశాన వాటిక లేని గ్రామాలను గుర్తించి అలాంటి చోట కనీసం అర్ధ ఎకరా నుండి రెండు ఎకరాల వరకు స్మశాన వాటిక చేయాలని సూచించారు. ఆయా వర్గాలకు కేటాయించిన ఆరు శాతం నిధులను ఎస్టిలకే కేటాయించాలని అధికారులను సూచించారు.

# గిరిజనులు తలెత్తుకునేలా సీఎం జగన్ పాలన

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**

**ఆంధ్ర ప్రగతి/అనకాపల్లి(మార్చి 14):** రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చినప్పటినుండి గిరిజనులను మనుషులుగా కూడా చూడని ఈ రాష్ట్రంలో వైయస్సార్సీపి ప్రభుత్వం వచ్చాక గిరిజనులు తలెత్తుకునేలా సీఎం జగనన్న పాలన అందిస్తున్నారని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. గురువారం అనకాపల్లి జిల్లాలో ఎస్టీ కమిషన్ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. చోడవరం నియోజకవర్గం లోసింగి, సలసింగి దట్టమైన అడవుల్లో కనీసం రోడ్డు మార్గం లేని గిరిజన ప్రాంతాల్లో కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పర్యటించారు. దట్టమైన అడవుల నడి మధ్యన గిరిజనులు నివసించడంతో అక్కడికి వెళ్లడానికి కనీసం రోడ్డు మార్గం లేక కాలినడక ద్వారా వెళ్లాల్సి వస్తుందని అక్కడున్న గిరిజనులు కమిషన్ ముందు తీసుకొచ్చారు. అక్కడ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై శంకర్ నాయక్ ఆరా దిశారు. దాదాపు 60 మంది గిరిజన కుటుంబాలు నివాసం ఉంటే 30 మంది దాకా ఇంతవరకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, లేక ప్రభుత్వం నుంచి వచ్చే అనేక సంక్షేమ పథకాలు అందడం లేదని వాపోయారు. పిల్లలు చదువుకోవడానికి, గర్భవతి మహిళలకు సరైన పోషకాహారం అందడం లేదని, రేషన్ బియ్యం నెలకోసారి ఇస్తున్నారని కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకొచ్చారు. దట్టమైన అడవుల్లో నివసిస్తున్న లోసింగి గిరిజన ప్రాంత ప్రజలకు సరైన సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని అదేవిధంగా రేషన్ కార్డులు ఆధార్ కార్డులు లేని వారి కుటుంబాలను గుర్తించి వెంటనే మంజూరు చేయాలని నర్సీపట్నం ఆర్డిఓ కు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఆ గ్రామానికి 2.5 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపడతామని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గిరిజనులకు హామీ ఇచ్చారు.



ఎస్టి కమిషన్ తోపాటు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, ట్రైబల్ రైట్స్ ఫోరం అధ్యక్షుడు దొర, మరియు గిరిజన శాఖ అధికారులు ఆర్డిఓ ఎమ్మార్వోలు ఎండిఓలు పోలీస్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణంలో కోటి 48లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవి.

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 14):** నంద్యాల పట్టణంలోని ఎన్జీఓ కాలనీ, ఎస్బీఐ కాలనీ, వైఎస్ఆర్నగర్ కాలనీలలో గురువారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా ముఖ్యఅతిథిగా హాజరై కోటి 48లక్షలతో ఆయా వార్డులలో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లను ప్రారంభించారు. ఇందులో కోటి10లక్షల పనులను ప్రారంభించగా, మరో 38లక్షలతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, వార్డు కౌన్సిలర్లు దేశం సులోచన, వాసగిరి విజయభాస్కర్, తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇంచార్జులు దేశం సుధాకర్రెడ్డి, టివి రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల నియోజకవర్గంలో రెండు రోజుల్లో 5కోట్ల 28లక్షల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు.



నంద్యాల ప్రజలు రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో పట్టణ మరియు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని గమనించాలని మంచి చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభివృద్ధికి కార్యాక్రమాలను చేపట్టేందుకు సహకరించాలని కోరారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎస్బీఐ కాలనీ, ఎన్జీఓ కాలని, వైఎస్సార్ నగర్ లో 1కోటి28 లక్షల అభివృద్ధి పనులను చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎస్బీఐ కాలనీలో వాకింగ్ ట్రాక్ వరకు ఉన్న లింక్ రోడ్లు, సీసీ కల్వర్ట్ నిర్మాణాలకు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. ఒకే రోజు 25 అభివృద్ధి పనులను 8 గ్రామాలల్లో చేపట్టామని తెలియజేయుటకు గర్వగా ఉందన్నారు. త్వరలో ప్రారంభించిన పనులను పూర్తి చేసి ప్రజలకు మరింత సౌకర్యం కలిగించేందుకు కృషిచేస్తామని తెలిపారు.

## ఏపీపీఎస్సీలో జరిగిన 150 కోట్ల కుంభకోణంకు బాధ్యత వహిస్తూ సీఎం జగన్ రాజీనామా చేయాలి

**- నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 14):** ఏపీపీఎస్సీలో 150 కోట్ల అక్రమ కుంభకోణం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మను పట్టణంలోని ఖలీల్ టాకీస్ లో ఉన్న టిడిపి కార్యాలయం నందు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏపీపీఎస్సీ సంతల్లో పశువులో అమ్ముకున్నట్లు జగన్ రెడ్డి ఏపీపీఎస్సీ ఉద్యోగాలు అమ్ముకున్నారని గ్రూప్ 1 మెయిన్స్ లో జగన్ రెడ్డి ప్రభుత్వ అక్రమాలు హైకోర్టులో బహిర్గతం అయ్యాయని , ఒక్కో డిప్యూటీ కలెక్టర్ పోస్టుకు 2.50 కోట్లు , ఒక డీఎస్పీ పోస్టుకు 1.50 కోట్లకు అమ్ముకున్నారన్నారు. అలా 30 డిప్యూటీ కలెక్టర్లు 25 డిఎస్పి పోస్టులు అక్రమ భర్తీ టీపీపీఎస్సీలో మోసాలపై చర్యలు తీసుకున్నట్లే ఏపీపీఎస్సీ మోసాలపై ఏపీపీఎస్సీ కార్యదర్శి ఆంజనేయులు చైర్మన్ గౌతమ్ సావాంగ్ పై చర్యలు తీసుకోవాలని దీనిపై నైతిక బాధ్యత జగన్ రెడ్డి వహిస్తూ సీఎం పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీలకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేస్తాం




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 14):** నంద్యాల నియోజకవర్గంలో క్లస్టర్ 3 ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో క్లస్టర్ 3 బీసీ డిక్లరేషన్ మీటింగ్ నంద్యాల టిడిపి పార్టీ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బీసీలకు అత్యున్నత స్థానం కల్పించిందని బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు అనంతరం టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల కోసం ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బీసీలు అభివృద్ధి చెందడానికి ప్రత్యేక నిధులు కేటాయించి వారికి ప్రత్యేక రాయితీలు కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తుందన్నారు. అలాగే బీసీలకు అత్యున్నత స్థానం కల్పించిందని పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. అలాగే బీసీలంతా ఏకమై ఈసారి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డ్ కౌన్సిలర్ నాగార్జున , కొమ్ము హరి , గుల్లి , జనసేన నియోజకవర్గ సమన్వయకర్త విశ్వనాథ్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం...

**- టిడిపి, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం**

**- మాజీ మంత్రి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 14):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో నంద్యాలలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు 10 వసంతాలు పూర్తి చేసుకుని 11 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న జనసేన పార్టీ 11వ ఆవిర్భావ సభను నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఏర్పాటు చేశారు.జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నంద్యాల జనసేన పార్టీ సమన్వయ కర్త యాదవల్లి విశ్వనాథ్ జనసేన నాయకులు పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం మరియు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన ఆవిర్భావ దినోత్సవం మరియు పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన జనసేన నాయకులకు కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు టిడిపి నాయకులకు , కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఇప్పటికే రెట్టించిన ఉత్సాహంతో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ విజయానికి ప్రతి ఒక్కరు నంద్యాలలో పని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన , టిడిపి నాయకులు నందిగల్ల సందీప్, బింగుమల్ల సాయి జయంత్, పబ్బతి రవి, అమర్నాథ్, నగేష్, సురేష్ చౌదరి, శాశవలి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు బస్టాండ్ కరువు... అయినా హెలిపాడ్ నిర్మాణానికి ప్ర్రయత్నాలు

**ఆంధ్ర ప్రగతి/మహానంది(మార్చి 14):** మహానంది క్షేత్రంలో భక్తులకు కావాల్సిన ఒక బస్టాండ్ కరువైంది.. అయినా కూడా మహానంది క్షేత్రంలో హెలిపాడ్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. దీనికి అడ్డుకట్టపడేనా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆలయ అభివృద్ధిని ఎవరు అడ్డుకోరు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డదారులు తొక్కితే వారినే మనాలి అనే చర్చ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. గత కొంతకాలం నుంచి లింగం గుంట్ల జయరాం నాయుడు అడ్డదారిలో ప్రయత్నిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గురువారం మహానంది దేవస్థానం ఉద్యోగ సంఘాలు, దేవస్థానం మాజీ పాలకమండలి అధ్యక్షులు , మహానంది గ్రామస్థుల ఆధ్వర్యంలో దీనిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది. ఇందులో భాగంగానే మహానంది క్షేత్రంలోని పెద్దనంది సమీపంలో హెలీ ప్యాడ్ నిర్మిస్తే ఆలయ భూమికి నష్టం జరగడమే కాక మహాశివరాత్రి, ఉగాది ,కార్తీక మాసం, తదితర పర్వదిన సందర్భాలలో సాధారణ భక్తులకు సంబంధించిన వాహనాల పార్కింగ్, ఇతర సమస్య లు తలెత్తే అవకాశం ఉందని హెలిపాడ్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసినట్లు సమాచారం. వివిఐపీల కొరకు లేదా భక్తుల సౌకర్యం కొరకు మాత్రం హెలిపాడ్



నిర్మాణం చేయడానికి ప్రయత్నాలు జరగడం లేదని కేవలం ఒకబడా నేత భూమి మహానంది క్షేత్రంలోని పెద్ద నంది సమీపంలో ప్రస్తుతం వాహనాల పార్కింగ్ కొరకు వినియోగిస్తున్న స్థలాన్ని అనుకొని ఉందని. కానీ ప్రస్తుతం ఆ స్థలానికి ఎటు కూడా దారి లేదు. కేవలం ప్రస్తుతం పార్కింగ్ కోసం వినియోగిస్తున్న ఆలయ భూమి నుండి మాత్రమే రాకపోకలు జరపాల్సి ఉంటుంది. ఆలయ భూమిలో హెలిపాడ్ నిర్మిస్తే తమ స్థలాలతోపాటు ఇతర భూములకు కూడా విలువ వస్తుందని భావిస్తూ హెలిప్యాడ్ నిర్మా ణానికి బడానేత తెర లేపినట్లు తెలుస్తుంది. మహానంది క్షేత్రంలో భక్తులకు కనీస మౌలిక వసతులు కరువు అయ్యాయని కనీసం బస్టాండ్ సౌకర్యం కూడా లేదని వీటిని కల్పించాలని కోరుతూ ఆలయ ఉద్యోగ సంఘం లతోపాటు మాజీ పాలక మండలి సభ్యులు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి వినతి పత్రాన్ని గురువారం అందజేసినట్లు తెలుస్తుంది. హెలిప్యాడ్ నిర్మాణం వల్ల భక్తులకు ఉపయోగం లేదని ఆగమ శాస్త్రానికి ఆలయ సాంప్రదాయాలకు విరుద్ధంగా ఆలయ ప్రధాన రాజగోపురం కంటే ఎత్తు భాగంలో ఎలాంటి లోహవిహంగాలు తిరగడానికి వీలులేదని సూచించినట్లు సమాచారం. గతంలో కూడా పెద్ద నంది ముందు భాగంలో ఉన్న ఆలయానికి చెందిన భూమిలో ఒకసారి ఒక సామాజిక వర్గానికి చెందిన సత్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించినట్లు సమాచారం. రెండవ సారి యూనిసెఫ్ పేరుతో అక్కడ నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నించినట్లు తెలుస్తుంది. మూడవ సారి ఏషియన్ పసిఫిక్ రీజియన్ పేరుతో హెలి ప్యాడ్ నిర్మాణానికి ఒత్తిడి తీసుకొని వస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు 15 సంవత్సరాలు నుంచి వివిధ రకాల నిర్మాణాల పేరుతో ఆలయ భూమిలో చేపట్టడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు దేవాదాయ కమిషనర్ దృష్టికి ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి తీసుకుపోయినట్లు సమాచారం.

# మహానంది క్షేత్రంలో భక్తులకు బస్టాండ్ కరువు... అయినా హెలిపాడ్ నిర్మాణానికి ప్రయత్నాలు..

**- అడ్డుకట్ట పడేనా.. పల్లె వెలుగు మహానంది**


**ఆంధ్ర ప్రగతి/మహానంది(మార్చి 14):** మహానంది క్షేత్రంలో భక్తులకు కావాల్సిన ఒక బస్టాండ్ కరువైంది.. అయినా కూడా మహానంది క్షేత్రంలో హెలిపాడ్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. దీనికి అడ్డుకట్టపడేనా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆలయ అభివృద్ధిని ఎవరు అడ్డుకోరు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డదారులు తొక్కితే వారినే మనాలి అనే చర్చ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. గత కొంతకాలం నుంచి లింగం గుంట్ల జయరాం నాయుడు అడ్డదారిలో ప్రయత్నిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గురువారం మహానంది దేవస్థానం ఉద్యోగ సంఘాలు, దేవస్థానం మాజీ పాలకమండలి అధ్యక్షులు , మహానంది గ్రామస్థుల ఆధ్వర్యంలో దీనిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది. ఇందులో భాగంగానే మహానంది క్షేత్రంలోని పెద్దనంది సమీపంలో హెలీ ప్యాడ్ నిర్మిస్తే ఆలయ భూమికి నష్టం జరగడమే కాక మహాశివరాత్రి, ఉగాది ,కార్తీక మాసం, తదితర పర్వదిన సందర్భాలలో సాధారణ భక్తులకు సంబంధించిన వాహనాల పార్కింగ్, ఇతర సమస్య లు తలెత్తే అవకాశం ఉందని హెలిపాడ్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసినట్లు సమాచారం. వివిఐపీల కొరకు లేదా



భక్తుల సౌకర్యం కొరకు మాత్రం హెలిపాడ్ నిర్మాణం చేయడానికి ప్రయత్నాలు జరగడం లేదని కేవలం ఒకబడా నేత భూమి మహానంది క్షేత్రంలోని పెద్ద నంది సమీపంలో ప్రస్తుతం వాహనాల పార్కింగ్ కొరకు వినియోగిస్తున్న స్థలాన్ని అనుకొని ఉందని. కానీ ప్రస్తుతం ఆ స్థలానికి ఎటు కూడా దారి లేదు. కేవలం ప్రస్తుతం పార్కింగ్ కోసం వినియోగిస్తున్న ఆలయ భూమి నుండి మాత్రమే రాకపోకలు జరపాల్సి ఉంటుంది. ఆలయ భూమిలో హెలిపాడ్ నిర్మిస్తే తమ స్థలాలతోపాటు ఇతర భూములకు కూడా విలువ వస్తుందని భావిస్తూ హెలిప్యాడ్ నిర్మా ణానికి బడా బాబు తెర లేపినట్లు తెలుస్తుంది. మహానంది క్షేత్రంలో భక్తులకు కనీస మౌలిక వసతులు కరువు అయ్యాయని కనీసం బస్టాండ్ సౌకర్యం కూడా లేదని వీటిని కల్పించాలని కోరుతూ ఆలయ ఉద్యోగ సంఘం లతోపాటు మాజీ పాలక మండలి సభ్యులు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి వినతి పత్రాన్ని గురువారం అందజేసినట్లు తెలుస్తుంది. హెలిప్యాడ్ నిర్మాణం వల్ల భక్తులకు ఉపయోగం లేదని ఆగమ శాస్త్రానికి ఆలయ సాంప్రదాయాలకు విరుద్ధంగా ఆలయ ప్రధాన రాజగోపురం కంటే ఎత్తు భాగంలో ఎలాంటి లోహవిహంగాలు తిరగడానికి వీలులేదని సూచించినట్లు సమాచారం. గతంలో కూడా పెద్ద నంది ముందు భాగంలో ఉన్న ఆలయానికి చెందిన భూమిలో ఒకసారి ఒక సామాజిక వర్గానికి చెందిన సత్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించినట్లు సమాచారం. రెండవ సారి యూనిసెఫ్ పేరుతో అక్కడ నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నించినట్లు తెలుస్తుంది. మూడవ సారి ఏషియన్ పసిఫిక్ రీజియన్ పేరుతో హెలి ప్యాడ్ నిర్మాణానికి ఒత్తిడి తీసుకొని వస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు 15 సంవత్సరాలు నుంచి వివిధ రకాల నిర్మాణాల పేరుతో ఆలయ భూమిలో చేపట్టడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు దేవాదాయ కమిషనర్ దృష్టికి ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి తీసుకుపోయినట్లు సమాచారం.

## వేద పండితులకు గురు వైభవోత్సవ అవార్డులు ప్రధానం

**ఆంధ్ర ప్రగతి/మహానంది(మార్చి 14):** మహానంది పుణ్యక్షేత్రంలో వేద పండితులుగా విధులు నిర్వహిస్తున్న చెండూరి .రవిశంకర అవధాని, నౌడూరి వెంకట దుర్గా. నాగేశ్వర శర్మలకు మంత్రాలయంలో గురు వైభవోత్సవ అవార్డులను శుక్రవారం ప్రదానం చేశారు. మంత్రాలయం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామి వారు చేతుల మీదగా అందజేశారు. ఈ అవార్డులు అందుకున్నందుకు మహానంది దేవస్థానం అధికారులు, సిబ్బంది, పలువురు అభినందనలు తెలిపారు.



## జగజ్జనని కాలనీలోని నూతన గృహప్రవేశంనకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల(మార్చి 14):** నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలోని జగజనని కాలనీలో లోకేష్ గౌడు నూతన గృహాన్ని నిర్మించారు. ఈ నూతన గృహప్రవేశంనకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయ వాది, తాతిరెడ్డి తులసి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నవగ్రహాలకు శాంతి , సత్యనారాయణ స్వామి వ్రతము, అనంతరం బంధువులకు స్నేహితులకు విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. గోవుతో ముందుగా ఇల్లు తొక్కించడం మొదలైనవి దీనిలోని ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహిం చారు. తదనంతరం లోకేష్ గౌడ్ శాలువా,పూలమాలలతో, తెలుగుదేశం పార్టీ నాయకుడు రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపు సామాజిక వర్గం నాయకుడు చింతల సుబ్బరాయుడు, టి.టీ.ఆర్ అసోసియేట్ సభ్యులు, మరియు ఆయన అనుచరులు స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వృథాగా వెళుతున్న తాగునీరు..

**- పట్టించుకోని అధికారులు**

**- వీధి వీధికి ఒక కొళాయి కూడా లేని వైనం**





**ఆంధ్ర ప్రగతి/మహానంది(మార్చి14):** ఇదంతా ఎక్కడ అనుకుంటున్నారా..అసలే ఎండాకాలం ఒక చుక్క దొరికినా గాని గొంతు తడి ఆరుతుందని ప్రజలనుకుంటున్నారు. తాగునీరు లేక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మహానంది గ్రామం దేవస్థానం కాలనీలో మాత్రం పదో తారీకు నుంచి తాగునీరు పైపులైను పగిలిపోయిన గాని పట్టించుకోని అధికారులు.దేవస్థానం కాలనీ ప్రజలు వీధి కులాయి లేక ఆందోళన చెందుతున్నారు. మూడు రోజులు నుంచి త్రాగునీరు పైప్ లైన్ పగిలిపోయిన కానీ పట్టించుకోని సచివాలయం సిబ్బంది అధికారులు దేవస్థానం కాలనీలో ఒక్క వీధి కొళాయి కూడా లేని వైనం .. త్రాగునీరు అంతా వృధాగా వెళుతున్న పట్టించుకోని అధికారులు గత మూడు రోజుల నుంచి దేవస్థానం కాలనీలో వృధాగా వెళుతున్న త్రాగునీరు దేవస్థానం కాలనీలో ఒక కులాయి కూడా లేదని దేవస్థానం కాలనీ ప్రజలు చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సచివాలయం సిబ్బంది దేవస్థానం కాలనీ పైపులైను వేస్తారో వెయ్యరో అని అనుకుంటున్న దేవస్థానం కాలనీ ప్రజలు.

## పెనుమలూరులో ఉద్రిక్తత.. టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

**ఆంధ్ర ప్రగతి/అమరావతి(మార్చి14):** ఏపీలో కూటమి జాబితా రెండు పార్టీల్లో చిచ్చును రేపుతుంది. స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు టికెట్ ఇస్తే సహించేది లేదంటూ నిరసనలు తెలుపుతున్నారు. పెనుమలూరులో స్థానికేతరుడికి టికెట్ ఇవ్వడాన్ని నియోజకర్గ నాయకులు బోడె ప్రసాద్, అనుచరులు తీవ్ర నిరసన తెలిపారు. టీడీపీ కార్యకర్త ఒకరు ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. అక్కడే ఉన్న నాయకులు అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది.

